



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 26 అక్టోబర్ 2024 5 పేజీలు

# వన్య ప్రాణులకై..
# అటవీ ప్రాంతంలో పేలుళ్ళు



- బలవుతున్న మూగజీవాలు
- పట్టించుకోని అటవీ శాఖ అధికారులు





**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ అటవీ ప్రాంతంలో అడవి పందుల కోసం మండలానికి చెందిన పలువురు స్మగ్లర్లు పేలుళ్ళు జరపడంతో పెద్ద ఎత్తున ఇతర మూగజీవాలు బలవుతున్నాయి.

ఇటీవల కాలంలో తిప్పాపూర్ గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో అడవి పందుల కోసం వేటగాళ్లు పేలుళ్ళు జరుపడంతో గ్రామానికి చెందిన మేకల కాపరులకు చెందిన మేకలు మృత్యువాత పడ్డాయి. విషయాన్ని మేకల కాపరులు గ్రామస్తులకు తెలపడంతో మృతి చెందిన మేకలకు నష్టపరిహారం చెల్లించడంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి మళ్లీ వేటగాళ్లు అడవి పందుల కోసం పేలుళ్ళు చేస్తుండడంతో మేకల కాపరులు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. అటవీ ప్రాంతానికి మేకలను తీసుకెళ్లేందుకు మేకల కాపరులు జంకుతున్నారు. ఈ విషయంలో ఫారెస్ట్ అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేయడంతో వేటగాళ్లు వన్యప్రాణుల కోసం తమ వేటను కొనసాగిస్తూనే ఉన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు వెంటనే
## ప్రారంభించాలని రాస్తా రోకో

- కేంద్రాలు ప్రారంభించినా ప్రారంభం కాని కొనుగోళ్లు
- ఓ వైపు అకాల వర్షాలు.. మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం
- నాగిరెడ్డి పేట్ లో రైతుల ఆందోళన

**సూర్య నాగిరెడ్డిపేట్**

2లో



## ఎల్ ఆర్ ఎస్ సర్వే వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ఎల్.ఆర్.ఎస్. సర్వే పక్కగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ వార్డ్ నెంబర్ 1 లోని పలు భూముల ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను కలెక్టర్ (మిగతా 2లో)



## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సుదర్శన్ నగర్,సంతోష్ నగర్ తాండలను నూతన గ్రామ పంచాయతీగా (మిగతా 2లో)



# ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని రాస్తా రోకో

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 10 రోజులు అవుతున్నా, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు మాత్రం ఇప్పటికి మొదలు కాకపోవడంతో శుక్రవారం మండల కేంద్రంలో రైతులు రాస్తా రోకో చేశారు. మండల కేంద్రంలోని హైదరాబాద్ – బోధన్ ప్రధాన రహదారిపై మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజ్ దాస్ ల ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాయకులు, అధికారులు కొబ్బరికాయలు కొట్టి కేంద్రాలను ప్రారంబించినా, ధాన్యం కొనుగోళ్లు మాత్రం



ఇంకా ప్రారంభించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం వస్తున్నదని. అయినప్పటికీ కొనుగోళ్లు ప్రారంభించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.పండించిన ధాన్యం నీళ్లపాలు కావొద్దని, అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తిరిగి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రైతులు రాస్తా రోకో చెస్తున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేసుకుని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోని విరమింప జేశారు. అనంతరం రైతులు తహసిల్దార్ శ్రీనివాస్ వావు కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్, మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి,నాయకులు ధారబోయిన కృష్ణదేవి సింగ్, దుర్గారెడ్డి,పరిశోధన్ రెడ్డి,నాయకోటి మల్లేశం, వంశీకృష్ణ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బి ఆర్ ఎస్ మాజీ ఎం పి పి

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎం పి పి శివలింగు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవ వల్ల కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలుస్తుంది. పార్టీ లో చేరే ప్రక్రియ హైదరాబాద్ లోని సుదర్శన్ రెడ్డి నివాసంలో జరిగినట్లు తెలిసింది. శ్రీనివాస్ కు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినట్లు తెలిసింది. పార్టీ లో చేరిక కార్యక్రమం అనంతరం శివలింగు శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి



గల కారణాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రైతుల అభివృద్దే ధ్యేయంగా, ప్రజా పాలన దిశగా దూసుకుపోతున్న తరుణంలో, పార్టీ క్రమశిక్షణ, పార్టీ నాయకత్వం తీరు తేన్నులను చూసి ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. కాగా సునీల్ కుమార్ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి పార్టీ మరింత బలపడిందన్నారు. దింతో పార్టీ లో చేరడానికి యువతతో పాటు, ఇతర పార్టీల సీనియర్ నాయకులు సైతం మొగ్గుచూపుతున్నారన్నారు. ఇందుకు కారణం సునీల్ కుమార్ కృషి, పట్టుదల, పార్టీ ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెలుతూ, ప్రజలతో మమేకమవుతూ తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకోన్నారని అన్నారు. ఇకనుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. మండల స్థాయి నాయకులతో, కార్యకర్తలతో కలిసి పార్టీ కోసం పనిచేస్తానని ప్రకటనలో తెలియజేశారు. ఈ చేరిక కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్ పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ ను కలిసిన యువగర్జన సంఘ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ యువగర్జన సంఘ సభ్యులు శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి. శాలువాతో



సత్కరించారు. ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెల్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.యువగర్జన సంఘ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజక వర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి అయన వెన్నంటే ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిత అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లుట్ల గ్రామ యువగర్జన సభ్యులు పసులది శ్రీను,మదురి గంగారాం, ఎర్రోళ్ల సాయిలు, ఎర్రోళ్ల ప్రశాంత్, చిరంజీవులు, నాగరాజు,మదురి సాయన్న,బాబు తదితరులు పాల్గొన్నారు...

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలో శనివారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ వెంకటేష్ శుక్రవారం తెలిపారు. 11 కేవి కాకతీయ నగర్ కాలనీ ఫీడర్ పై విద్యుత్ పురోగతి పనులు చేయనున్నట్లు తెలిపారు. దీంతో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ కారణంగా రాధాకృష్ణ లాడ్జ్ రోడ్డు, జన్మభూమి రోడ్డు, కాకతీయ నగర్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులందరికీ సమాచారం కోసం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆయా కాలనీ వాసులు, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# పశు గణన పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశుగణన చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా పశుగణన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. 113 మంది ఎన్యుమరేటర్స్, 25 మంది సూపర్ వైజర్లతో ఈ నెల 28 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశుగణన నిర్వహించడాం జరుగుతుందని తెలిపారు. గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్లతో పాటు యంత్ర సామాగ్రి, ఫిషరీస్ యంత్ర సామాగ్రి, తదితర వాటిపై సమగ్ర సర్వే చేస్తారన్నారు. ప్రతీ ఇంటింటికి వచ్చి పశుగణన చేపడతారని తెలిపారు. ఈ గణనకు రైతులు సహకరించాలని కోరారు. సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి కె.సంజయ్ కుమార్, డాక్టర్. శ్రీనివాస్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థి పాము కాటుకు మృతి

**సూర్య నాగిరెడ్డిపేట్**

ఇంటర్ విద్యార్థి పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ పేట్ గ్రామానికి చెందిన పోసన్న గారి కృష్ణ(17) మండల కేంద్రంలోని సిద్దార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్మిడియేట్ ద్వితీయ సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్నాడు.గురువారం రాత్రి తన కుటుంబసభ్యులతో భోజనం చేసిన అనంతరం నిద్రపోయాడు ఈ క్రమంలో అర్ధరాత్రి పాము కాటేసింది గ్రహించిన విష్ణు తల్లి తండ్రులకు పాము కాటు వేసిందని చెప్పడంతో హుటాహుటిన ప్రథమ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించవని చెప్పడంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కుమారుడు ప్రయోజకుడై కుటుంబానికి అండగా ఉంటాడనే తరుణంలో ఇలా పాము రూపంలో మృత్యువు కబలించడంతో ఆ కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది. విద్యార్థి మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# వన్యప్రాణులకై అటవీ ప్రాంతంలో పేలుళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

మండల కేంద్రానికి చెందిన వ్యక్తితో పాటు మరికొందరు యువకులు వన్యప్రాణుల వేటను గత కొంతకాలంగా కొనసాగిస్తున్న బయటకు రాకపోవడంతో యదేచ్చగా తమ వేటను కొనసాగిస్తున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తన మేకలను గొర్రెలను మేపడానికి అటవీ ప్రాంతానికి వెళ్లే పేలుళ్ళు జరగడంతో బ్లాస్టింగ్ దాటికి రెండు మేకలు మృతి చెందాయి. దీంతో విషయం బయటకు వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత మైనింగ్, అడవి శాఖ అధికారులు వేటగాళ్లను గుర్తించి స్థానిక పోలీసులకు అప్పగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిచో పేలుళ్ళు వల్ల గొర్లు మేకలతో పాటు అటవీ ప్రాంతంలో జీవించే వన్యప్రాణులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎల్ ఆర్ ఎస్ సర్వే వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎల్.ఆర్.ఎస్. పథకం సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా, వేగవంతంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రెవిన్యూ, మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా భూములను పరిశీలించాలని తెలిపారు. వివరాలను సర్వే యాప్ లో పొందుపర్చాలని తెలిపారు. పకడ్బందీగా, పక్కాగా సర్వే చేపట్టాలని అన్నారు. ఏ రోజు కారోజు నివేదికలను అప్ డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, తహశీల్దార్ జనార్ధన్, మున్సిపల్, రెవిన్యూ, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ రాష్ట్రంలో తాండలను గ్రామపంచాయతీలుగా మార్చిన వాటిలో అతి చిన్న గ్రామపంచాయతీలు ఇవే క్వావచ్చని,20 లక్షలతో సంతోష్ నగర్ తండా, సుదర్శన్ నగర్ తండాలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించుకున్నా మన్నారు.అలాగే నియోజకవర్గానికి ఒక బంజారా భవనం కావాలన్న బంజారాల కోరిక మేరకు కేసీఆర్ సహకారంతో 50 లక్షలతో భీంగల్ లో బంజారా భవనాన్ని మంజూరు చేసుకొని గత ప్రభుత్వ హయాంలోనే భవన నిర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. బంజారా భవనం ప్రారంభం రోజు మళ్ళీ ఈ భవనానికి కాంపౌండ్ కావాలి అని కోరడంతో ఇప్పుడు సిడిపి నిధుల నుండి 17 లక్షలు మంజూరు చేసి,ఈ రోజు శంకుస్థాపన చెయ్యడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షబ్బీర్ అలీ,ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్,ఎంపీఓ నర్సయ్య,మండల బి. ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు డి.నర్సయ్య,మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,నీలం చిన్న రాజులు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,మండల ప్రధాన కార్యదర్శి వడ్ల రామచందర్,మంగలి నవీన్ కుమార్,ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్,సీనియర్ నాయకులు పోశెట్టి,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన నాణ్యత మెరుగు పరచాలి

## - పెరుగుతున్న ధరలకు అనుగుణం మెస్ బిల్లులు పెంచాలి.
## - ఏఐపీఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ వెల్లడి

**సూర్య, బోధన్**



బోధన్ పట్టణంలో పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను ఏఐపీఎస్యు విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మీడియాతో మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, వారానికి మూడుసార్లు గుడ్లు పెట్టాల్సి వస్తే గుడ్లు పెట్టకుండా, అలాగే వంటలు రుచికరంగా చేయడం లేదని, విద్యార్థులు తమకు తెలియజేశారని, అందుచేతనే పలు పాఠశాల పరిశీలించి మధ్యాహ్నం భోజనాన్ని తామే స్వయంగా రుచి చూసాం అని అన్నారు. నాణ్యతను మెరుగు పరచాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు అలాగే ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని గత తొమ్మిది నెలల నుండి ప్రభుత్వం విడుదల చేయడం లేదని దానివల్ల ఆర్థికంగా ఇబ్బందుల గురవుతున్నారని తెలియజేయడం కావున ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐపీఎస్యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అలాగే భోజనం తయారీ తరువాత తప్పనిసరిగా ఓ ఉపాధ్యాయుడు భోజనాన్ని రుచి చూడాలని ఆ తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, డైట్ బిల్లులను పెంచాలని, అదేవిధంగా ప్రస్తుతం మార్కెట్లో గుడ్డు 6 రూపాయల 30 పైసలు ఉండగా ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని అదేవిధంగా గత ప్రభుత్వంలో అల్పాహారం పేరుతో కెసిఆర్ ప్రభుత్వం ఉదయం 9:30 కు పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసిన తర్వాత ప్రభుత్వం మారడంతో ఆ పథకం అమలు కాలేక పోతుంది. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాల మెస్ బిల్లులు, అలాగే మొన్న హాస్టల్లో మెస్ బిల్లుల ఏది అయితే నివేదించారో దానిని వెంటనే అమలుపరచాలని ఏఐపీఎస్యు నిజామాబాద్ జిల్లా కమిటీగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దినేష్, రాజు, సాయి కిరణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చింతం గంగారాం సంతాప సభ

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండలం పోచారం గ్రామం లోకామ్రేడ్ చింతం గంగారాం కు నివాళు లర్పించడం జరిగింది. సమాజంలో తానే కాదు తనతో పాటు అందరూ బాగుండాలని కామ్రేడ్ చింతం గంగారం కోరుకున్నాడని, సమాజం కోసం పోరాడేవాడని, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాలూర మండల ఖాజా పూర్ గ్రామానికి చెందిన చింతం గంగారంకు నివాళులర్పించడం జరిగిం ది. తన గ్రామానికి చెందిన ప్రజల గురించి కాకుండా, ఇతర గ్రామాల ప్రజల సమస్యలపై చర్చించేవాడని, వాటి పరిష్కారం కై తపనపడేవాడని, పేదలను దోపిడీ చేసే వారిపై గట్టిగా పోరాడే వాడని కామ్రేడ్ గుమ్మల గంగాధర్ గుర్తు చేశారు. కామ్రేడ్ చింతం గంగారాం మరణం పేద ప్రజ లకు తీరని లోటని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల నాయకులు శ్రీపతి మల్లేష్,కాశ రవి,టి.పోశెట్టి,బెజ్జంకి రామచందర్,ప్రకాష్ .విజయ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిపి

**సూర్య, భీమ్‌గల్**



(మాజీ ఎంపిపి,ప్రస్తుత భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ భర్త కన్నె సురేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కన్నె సురేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన లో భాగస్వామ్యమై , బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు.ఆయనతో పాటు మాడెల్ల జితేందర్ పార్టీలో చేరారు.అయితే మాజీ మంత్రి ,బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే భీమ్‌గల్ మండలంలో పలు అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలు చేసిన రోజే కన్నె సురేందర్ కాంగ్రెస్ పార్టీలో గమనార్హం.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**సూర్య, సదాశివనగర్**



సదాశివనగర్ మండలం యాచారం తండా కు చెందిన యువకుడు మాలోత్ అనిల్ (23) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. గురువారం రాత్రి మంచంలో నిద్రపోతుండగా విద్యుత్ వైరు కాలుకు తగలడంతో మృతి చెందినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలి

**- రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్**

**సూర్య, రెంజల్**



విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని మైనార్టీ రెసిడెన్షియల్ రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ బషీరోద్దీన్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి విద్య బోధనపై అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సుమారు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు కళాశాలలో 6800 పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 19 పాఠశాలలు 15 కళాశాలలు ఉన్నాయని, వాటిలో కొన్ని సొంత భవనాలు కలిగి ఉన్నాయని, మిగతావి అద్దె భవనలను కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కును సాధించి పాఠశాలకు పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అక్కడక్కడ విద్యార్థులను ఖాళీ సీట్లు ఉన్నాయని వాటి కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆయన వెంట మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ అరిషియ నజ్మా, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీఓ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజి పేట్,జల్దిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీఓ మలహరి పారిశుద్ధ్య పనులు పరిశీలించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహిస్తు,వాటర్ ట్యాంక్ ల వద్ద శుభ్రంగా ఉంచాలని కార్యదర్శిలకు సూచించారు.వాటర్ టాంక్ లో క్లోరినేషన్ చేయాలన్నారు.అనంతరం ముంబాజీపేట్ గ్రామంలో ప్లాస్టిక్ కలెక్షన్ యూనిట్ ను ఏర్పాటు చేసారు.వైకుంఠ దామ,కంపోస్టు షెడ్లలను పర్యవేక్షించారు.వీరి వెంట కార్యదర్శి పవన్ కుమార్, కారోబార్ గోవిందరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,బూత్ కన్వీనర్లు సమావేశం ఏర్పాటు చేసి,నేడు శనివారం ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నుకోనున్నట్లు శుక్రవారం పత్రికా ముఖంగా తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో గల పెద్దమ్మ ఆలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు నూతన కార్యవర్గ సమావేశానికి హాజరు కావలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైదం ప్రతాపరెడ్డి, మనోజ్ కుమార్ ,ఆర్ స్వామి గౌడ్, గంగాధర్, సుదర్శన్, ప్రసాద్, రాజకుమార్, మచ్చూరి గంగాధర్, నవీన్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అర్చరి పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య, బిక్కనూర్**



రాష్ట్రస్థాయి అర్చరి పోటీలకు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అనుదీప్ ఎంపికైనట్లు, నోడల్ అధికారి శ్రీనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన అర్చరి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడని, నవంబర్ ఒకటవ తేదీ నుండి వరంగల్ జిల్లా తొర్రూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు అనుదీప్ ప్రాతినిధ్యం వహిస్తాడని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి అనుదీప్ ను నోడల్ అధికారి శ్రీనాథ్, పాఠశాల పిడి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు

## మహిళా సంఘాల వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, గాంధారి**



ఐకేపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గాంధారి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రారంభించారు. శుక్రవారం మండలం లోని సీతాయిపల్లి, గండివేట్, గౌరారం మేడిపల్లి, పొతంగల్, పేట్ సంగెం, కరక్వాడీ గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఒకటై రైతుల సౌకర్యార్థం ఆయా గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఎంసి చైర్మన్ పరమేశ్వర్, మార్కెటింగ్ డీపీ రమేష్ బాబు, ఏఓ రాజలింగం, ఏపీఎం గంగరాజు, ఆయా గ్రామాల మహిళా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, అధికారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట

**సూర్య, మోర్తాడ్**



మండల కేంద్రంలో గల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ద్విచక్ర వాహనం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సి ఐ గుండప్ప శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ వేలం పాట ఈ నెల 28 ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రారంభమవుతుందన్నారు. వేలం పాటలో పాల్గొన దలచిన వారు ముందుగా వెయ్యి రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎవరైతే డిపాజిట్ డబ్బులు చెల్లిస్తారో వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇతరులకు అవకాశం లేదన్నారు. వేలం పాటలో పాల్గొనాలని ఆసక్తి ఉంటే డిపాజిట్ డబ్బులు చెల్లించి పాల్గొనాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు...
## తూకాలు వెయడం మరిచారు

**సూర్య, సదాశివనగర్**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు తూకం వేయక వేలవెలబోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కోరిక మేరకు శుక్రవారం సదాశిగనర్ మండల బారాస నాయకులు పలు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరబాదరగా గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు కొబ్బరికాయలు కొట్టి ఫోటోలు దిగారు. అయినప్పటికిని ఇంతవరకు ఎక్కడ కూడా వడ్లను తరలించకపోగా కనీసం తూకం కూడా వేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. వరి కోసి వడ్లను సెంటర్కు తరలించి పది రోజులు అయినప్పటికీ కొనుగోలు చేయకపోగా మరోవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు భయాందోళన గురి అవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రభుత్వ పెద్దలు వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని బారాసనాయకులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లను తుకం లేక రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తలుగుతుందని బారాసా నాయకులు ఆరోపించారు. ఈ ప్రభుత్వం వడ్లను తూకం చేయడం ప్రారంభించకపోతే బారాస ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివనగర్ విండో చైర్మన్ కమలాకర్ రావు, సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్, బారాస నాయకులు వంకాయల రవి, లింబాద్రి నాయక్, గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో జాప్యం లేకుండా చూడాలి

## -అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ సూచన

**సూర్య కామారెడ్డి**




ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు సత్వర చర్యలు తీసుకోవాలని, ఎటువంటి జాప్యం ఉండ కుండా నిర్ణీత గడువులోగా ఆయా పనులు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్ర వారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిం లో ఆర్డీఓ లు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్ష కులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ధరణీ, రాష్ట్ర జిల్లా ప్రజావాణి దరఖాస్తులు, అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధ కేసులు, భూ సేకరణ, మానవ హక్కుల కమీషన్, ఎస్సీ కమీషన్, ఎస్టీ కమీషన్ కేసులు వివరాలు, ప్రభుత్వ భూముల ప్రొటెక్షన్, ప్రతేక ఓటరు నమోదు కార్యక్రమం, ఎల్.ఆర్.ఎస్., తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణీ కి సంబం ధించిన అంశాలపై ప్రతీ రోజు రెండు మండ లాలపై సమీక్షా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజావాణి క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. ఏం.ఎల్.సి. కోసం ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. సర్వే పనులను సమీక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.



## ఒకటో వార్డులో పర్యటించిన కలెక్టర్

### -సర్వే పకడ్బందీగా చేపట్టాలని సూచన

**సూర్య కామారెడ్డి**



ఎల్.ఆర్.ఎస్. సర్వే పక్కాగా, వేగవం తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధి లోని అడ్లూర్ వార్డ్ నెంబర్ 1 లోని పలు భూముల ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. పథకం సర్వే ను మార్గ దర్శకాలకు అనుగుణంగా, వేగవంతంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రెవిన్యూ, మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా భూములను పరిశీలించాలని తెలిపారు. వివరాలను సర్వే యాప్‌లో పొందు పర్చాలని తెలిపారు. పకడ్బందీ గా, పక్కాగా సర్వే చేపట్టాలని అన్నారు. ఏ రోజు కారోజూ నివేదికలను అప్ డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్, రెవిన్యూ, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ షిప్ సాధించిన విద్యార్థులను అభినందించిన వైస్ చాన్సలర్

**సూర్య బిక్కనూర్**



తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్ కు చెందిన జువాలోజి విభాగం మొదట్ బ్యాచ్ విద్యార్థులు ముగ్గురు హాల్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ లో ఇంటర్నల్ షిప్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు సరిత, అవినాష్,అజయ్ గౌడ్ ల ఆర్డర్ కాపీ లను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్టర్ ఆచార్య యాదగిరిలు శుక్ర వారం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించాలని పేర్కొన్నారు.కష్టపడితే బంగారు భవిష్యత్తును అందుకుంటారన్నారు .విశ్వ విద్యాలయ విద్యార్థులు ఇంటర్నల్ షిప్ పొందటం సంతోషదాయకం అన్నారు. ఇందుకు కృషి చేసిన జూవా లజీ హెడ్ డాక్టర్ ప్రసన్న శ్రీల, ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్, ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, శ్రీకాంత్ లను అభినందించారు.

## పశు వైద్యాధికారిణి సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని ఆత్మకూర్ గ్రామ ప్రాథమిక పశు వైద్యాధికారిగా దివ్య శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం తిరుపతి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో పశు వైద్యాధికారి లేక ఎన్నో రోజులుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పశువులకు మంచి సేవలు అందించాలని పశు వైద్యాధికారిని కోరారు..

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలలోని బిక్కనూర్ గ్రామానికి చెందిన రహీమా బేగం ఇల్లు ఇటీవల బారి వర్షాలకు కూలిపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కూలిపోయిన ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బిక్కనూర్ గ్రామానికి చెందిన కురుమ గోపాల్ గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కురుమ గోపాల్ కు ఆర్థిక సాయం అందజేశారు.అయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని చనిపోయిన ఘటన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని షేర్ శంకర్ తండా గ్రామానికి చెందిన కాట్రూట్ శ్రీనివాస్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం సమయంలో ఉరి వేసుకుని చనిపోయిన ఘటన చోటుచేసుకుంది.మృతదేహాన్ని ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డికి తరలిస్తున్నారు. ఈ మరణం పట్ల కుటుంబ సభ్యుల నుంచి ఇంకా ఎలాంటి పూర్తి వివరాలు తెలియలేదు, కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టత రాలేదని పోలీసులు తెలిపారు..

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### -డిగ్రీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా తొలుత రాశి వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళా శాలలోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల లో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్లు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదుపై బిజేపీ కార్యకర్తల సమావేశం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శుక్రవారం కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలం చిన్నరాజులు, జిలా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు ,అసెంబ్లీ కన్వీనర్ లింగారావులు మాట్లా డుతూ ప్రతి బూతులో 100 కి తగ్గకుండా సభ్యత్వ నమోదు చేసి పార్టీ క్రియాశీల నాయకులుగా ఎదగాలని సూచించారు అనంతరం పట్టణ కేంద్రంలోని దేవునిపల్లి వార్డులో బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బత్తినీ దేవేందర్, మర్రి బాలకిషన్ బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, పట్టణ అధ్యక్షులు కుసల కంటి సతీష్, ప్యాలల రాములు,ఓబిసి మండల అధ్యక్షులు సాయిలు, పట్టణ అధ్యక్షులు శివ,ఐటీ సెల్ గజానంద్, అశోక్, వంగపల్లి కాశీనాథ్,లింగం తదితరులు పాల్గొన్నారు..

## ప్లాస్టిక్ చెత్తను వేరుచేస్తు ఎరువులు తయారు చేయాలి

### - ప్రత్యేక అధికారి సురేందర్

**సూర్య లింగంపేట్**



ప్లాస్టిక్ ను చెత్తను వేరువేరుగా సేకరిం చాలని ప్రత్యేక అధికారి సురేందర్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు .శుక్రవారం మండల కేంద్రంలోని కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు.ప్లాస్టిక్ ను చెత్తను వేరు చేస్తూ ఎరువులు తయారుచేస్తూ విక్రయించాలన్నారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసిపోకుండా కాలువలు ఏర్పాటు చేసుకుంటూ వరి కుప్పలపై టాపర్లు కప్పుకోవాలని సూచించారు. వరి ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేటట్టు చూసుకుంటు గ్రేడింగ్ పద్ధతి పాటిస్తూ మద్దతు ధర పొందాలని రైతులకు తెలిపారు. తొందర్లోనే తూకం ప్రారంభమవుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మార్కెట్ ఏరియాలో పారిశుద్ధ పనులను పరిశీలించారు.డైలీ మార్కెట్ వద్ద కెనల్ కల్వర్టు కోసం నిధులు మంజూరైనాయని పనులు తొందరలోనే చేపట్టనునట్లు తెలిపారు.వీరి వెంట ఎంపీఓ మలహరి,ఏపీఎం చామంతుల శ్రీనివాస్, ఈవో శ్రవణ్ కుమార్ ఉన్నారు.

## రెడ్డి సంఘ సభ్యులు ఐక్యమత్యంతో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



రెడ్డి సంఘ సభ్యులు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని, మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని కంచర్ల గ్రామ రెడ్డి సంఘ సభ్యులు మండల రెడ్డి సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో చాలామంది పేదరికంతో బాధపడు తున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందు కు పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంగా పోరాటం చేయాలన్నారు. అలాగే మండలంలో ఉన్న నిరుపేద రెడ్డి సంఘ సభ్యులను గుర్తించి వారిని ఆదుకు నేందుకు తమ వంతుగా కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘ మండల ఉపాధ్యక్షుడు బాపురెడ్డి, కంచర్ల గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడు మట్ట చంద్ర రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, కాంత రెడ్డి, పొగాకు రామచందర్ రెడ్డి, మట్టి స్వామి రెడ్డి, బాపురెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, కంచర్ల రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రెంజల్**



మహిళా సమైక్య సంఘంలోని మహిళలు బ్యాంకు రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం చిన్నయ్య సూచించారు. శు క్రవారం రెంజల్ మండలంలోని సాటపూర్ ఎస్బిఐ బ్యాంక్ శాఖ పరిధిలోని మహిళా సమైక్య సంఘాల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎస్బిఐ బ్యాంకు పరిధిలో 350 సంఘాలకు 25 కోట్ల రుణాలను అందించడం జరిగిందని, అందులో మూడు సంఘాలు వారు 7 లక్షల రూపాయలను బాకీ ఉన్నారని తెలిపారు. మహిళా సమైక్యాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకై బ్యాంకు రుణాలను అందించడం జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ ఎస్ ఎల్ ఎన్ శాస్త్రి, ఐకెపి సీసీలు రాజయ్య, సునీత, బ్యాంక్ అధికారులు, మహిళా సమైక్య సభ్యురాలు ఉన్నారు.

# అంగన్వాడి లీడర్.. వసూల్ రాణి

**సూర్య జుక్కల్**

డోంగ్లి మండలంలోని చిన్న టాక్లి గ్రామానికి చెందిన అంగన్వాడి వర్కర్ కు 33 అంగన్వాడి సెంటర్లకు అంగన్వాడీ వర్కర్లు గత సంవత్సరాల క్రితం లీడర్ గా నియమించుకున్న ఇదే అంగన్వాడి లీడర్ అంగన్వాడి వర్కర్లకు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నదాని అంగన్వాడి వర్కర్ల ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరాలనుండి ఆమేకు లీడర్గ నియమించడంతో దీనికి ఆసరాగా తీసుకొని ప్రతి సంవత్సరం అంగన్వాడి వర్కర్ల వద్ద భారీ వసూళ్లకు పాల్పడుతుందని అంగన్వాడి వర్కర్లతో పాటు మండలంలో చర్చనీ అంశంగా మారింది ప్రతి సంవత్సరం పాత్రికేయుల పేరిట యూనియన్ పేరిట 33 సెంటర్లకు 2000



చొప్పున 66,000 అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఆమే వ్యవహారం ఎదుర్చగా కొనసాగిస్తుందని మండలంలోని అంగన్వాడి వర్కర్లు ఆరోపిస్తున్నారు మరోవైపు అంగన్అ వర్కర్లకు విధులు నిర్వహణలో అధికారుల కంటే ఎక్కువగా వేధింపులు చేస్తుందని అంగన్వాడి వర్కర్లు స్పష్టం చేస్తున్నారు అంగన్వాడి లీడర్ ముసుగులో ఇటు అధికారులకు అటు యూనియన్ నాయకులకు తమ ఆధీనంలో తీసుకొని ఈమె ఇష్ట రీతిన వ్యవహరించడంపై భారీ ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఆమె వీధుల నిర్వహణ లో మాత్రం రాకపోకలు ఇష్టారీతిన చేసినప్పటికీ అధికారుల సైతం ఆమెకే మద్దతు పలుకుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ వసుల రాణి గత సంవత్సరల నుండి అంగన్వాడి వర్కర్ల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఎకరం భూమి సైతం తీసుకున్నదని మండలంలో చర్చలు కొనసాగుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు నిజాలను గొప్పంగా పరివేక్షించి ఈమె ఆగడాలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆరోగ్య సమస్యల కారణంగా ఒకరు మృతి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల0లోని కొండాపూర్ గ్రామానికి చెందిన నీరుడి చంద్రవ్వ వయసు 50 సంవత్సరాలు శవం శుక్రవారం మధ్యాహ్నం అదే గ్రామంలోని మామిడి చెరువులో కనిపించింది. ఈ ఘటన గ్రామస్తులను షాక్కు గురిచేసింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, చంద్రవ్వ ఇటీవల ఆరోగ్యం బాగాలేక తన అమ్మగారింటికి వెళ్లాలని తన భర్తతో చెప్పేవారు. అయితే, అక్టోబర్ 22 రాత్రి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఆమెను ఆమె తల్లిగారి ఇంటిలో ఉన్నారని భావించి ఆశ్రయం కోరారు. అయితే, చంద్రవ్వ అక్కడకు కూడా రాకపోవడంతో ఆందోళన చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కలిసి ఆమెను వెతికే ప్రయత్నం చేశారు. అనేక ప్రాంతాలలో శోధన చేసినప్పటికీ ఎక్కడా కనిపించలేదు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన కొందరు స్థానికులు మామిడి చెరువులో శవాన్ని గుర్తించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాలు తీసుకుని చంద్రవ్వ అకాల మరణం గురించి మరింత సమాచారం సేకరించేందుకు విచారణ మొదలు పెట్టారు. కుటుంబ సభ్యుల ప్రకారం, ఆమె ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక ఒత్తిడికి లోనై ఉండవచ్చని, ఈ కారణంతోనే ఇలాంటి సంఘటన చోటు చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్థులు కూడా ఈ అనుకోని సంఘటనపై విషాదంలో ఉన్నారు..



## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని ఆజామాబాద్ గ్రామంలో వరి పంట కొయ్యటానికి హార్వెస్టర్ మిషన్ కు హెల్పర్ గా కర్ణాటక నుండి యువరాజ్ అనే వ్యక్తి ఈనెల గత నాలుగు రోజుల క్రితం ఈనెల 24 న అజామాబాద్ గ్రామానికి చెందిన తౌరియా నాయక్ పొలంలో వరి పొలాన్ని కోయడానికై హార్వెస్టర్ మిషన్ పై వెళ్తున్న యువరాజుకు ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న కరెంటు వైర్లు తగలడం తో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినాడు ఈ విషయంలో మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## గ్రంథాలయ భవనం మంజూరు కు వినతి

**సూర్య నాగిరెడ్డిపేట**



మండలంలో నూతన గ్రంథాలయ భవనాన్ని మంజూరు చేయాలని, మండల మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, నిరుద్యోగులు, యువతి యువకులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను, గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో తెలియజేసినట్టు తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ సానుకూలంగా స్పందించి గ్రంథాలయ భవనం సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు



## గ్రంథాలయానికి గడియారం వితరణ


**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం హిందూ దళ్ ఆధ్వర్యంలో రాజంపేట గ్రామంలోని గ్రంథాలయానికి గడియారం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ యువత గ్రంథాలయానికి గడియారాన్ని వితరణ చేయడం పట్ల అభినందించారు అదేవిధంగా ప్రతి విషయంలో యువత ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రంథాలయ మెయింటెనర్ రాములు, హిందూ దళ్ హిందూదళ్ యూత్ సభ్యులు ప్రశాంత్, నరేష్,సిద్దు,శేఖర్,నరేష్, రాజేష్, సాయి పాల్గొన్నారు

## పెళ్లికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లరెడ్డి మండలం లోని మాచాపూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాసిన్ పెళ్లి వేడుకల్లో హైదరాబాద్ లోని ఫంక్షన్ హాల్లో గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు.పెళ్ళివేడుకల్లో ఆయన తో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, మాచపూర్ మాజీ ఎంపిటిసి సంతోష్ తో పాటు పలువురు మాచా పూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

**సూర్య, కోటగిరి**

కోటగిరి మండల కేంద్రంలోని రచ్చ గల్లి లోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఉచితంగా ప్లేట్లు, స్టీల్ గ్లాసులను శుక్రవారం రోజున అభయహస్తం సొసైటీ మరియు భవాని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోటగిరి వాస్తవుడైన దుబ్బాస్ మహేష్ తన సొంత డబ్బులతో పిల్లలకు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ఉదయ్ చందర్ , భవాని లైన్స్ అధ్యక్షులు రవీంద్రబాబు, అభయహస్తం సొసైటీ ఫౌండర్ బర్ల మధు, సాయిలు, ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, అంగన్వాడి కార్యకర్త జమున, గ్రామ ప్రజలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలి

**సూర్య కామారెడ్డి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ నాగరాణి కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ తో సమావేశమైనారు. సమావేశంలో మాట్లాడుతూ వాలంటీర్స్ అనేది బాధ్యత, అధికారం కాదు. మీడియేషన్ సెంటర్ ప్రారంభించి మీడియేషన్ సెంటర్స్ ప్రారంభించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి సామరస్యంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. అని అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న వారు , జిల్లా న్యాయసేవాధికార సంస్థ సుపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

